# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people


## నిరుద్యోగులకు
# బిగ్ అలర్ట్

- 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల
- వివిధ శాఖల్లో ఖాళీల భర్తీకి టీఎస్ఎల్పీఆర్బీ నాలుగు నోటిఫికేషన్లు జారీ
- పోలీస్, ఎస్పీఎఫ్, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా పోస్టులు
- త్వరలోనే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం

2




గురువారం 30, జూలై 2026 | సంపుటి : 03 | సంచిక : 159 | పేజీలు : 05 | వెల ₹5





# దామిని 'దగా'

- మొలకెత్తని విత్తనాలు 'కే 14-4' బ్యాచ్ వి
- పరకాలలో ఆర్కే సీడ్స్ ఎదుట రైతు ఆగ్రహజ్వాల.. ధర్నా
- స్పందించని షాపు యజమాని
- నివేదిక రాగానే చర్యలు.. ఏవో శ్రీనివాస్

2

**అక్షరదర్బార్, పరకాల :**

గతేడాది మిర్చి పంటకు మంచి దిగుబడితో పాటు గిట్టుబాటు ధర రావడంతో ఈసారి కూడా అదే ఆశతో సాగుకు సిద్ధమైన పరకాల, నడికూడ మండలాల రైతులకు విత్తన వ్యాపారి గొలుసు దెబ్బ తీశారు. రూ.వందలు వెచ్చించి కొనుగోలు చేసిన మిర్చి విత్తనాలు అసలు మొలకెత్తకపోవడంతో రైతన్నలు ఆందోళన బాట పట్టారు. 'దామిని 541' (కే 144 బ్యాచ్) విత్తనాలు నకిలీవని తేలడంతో ఆగ్రహించిన రైతులు పరకాల పట్టణంలోని ఆర్కే సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం ఎదుట ధర్నాకు దిగారు.

_ వివరాలు 3లో..

## పాత కక్షలతోనే గొంతు కోసి హత్య

- 72 గంటల్లోనే ముఠా గుట్టురట్టు
- బీఆర్ నగర్ యువకుడి హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్
- వేటకత్తి, 2 బైక్‌లు, 4 మొబైల్స్ స్వాధీనం

3




# కలెక్షన్ సెంటర్!

**బదిలీలు, డిప్యుటేషన్లు, ప్రమోషన్లు, సెక్షన్లకు డబ్బు డిమాండ్**

- బేరం కుదిరి ముడుపులు అందాకే ఉత్తర్వులు
- బదిలీలకు రూ.30 వేల నుంచి రూ.40 వేలు, డిప్యుటేషన్ కు కనీసం రూ.20 వేలు
- లాభదాయకమైన సెక్షన్ల కేటాయింపునకు రూ.లక్ష
- కారుణ్యానికీ కక్కుర్తే.. చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల వద్ద రూ.3 లక్షల బేరాలు
- లీడర్ల లెటర్లకూ కేర్ లేదు.. మాకు అందాల్సింది అందితేనే ఆర్డర్లని స్పష్టం
- ఉన్నతస్థాయి ఆశీస్సులతో అన్నీ తామై వ్యవహరిస్తున్న ఇద్దరు ఉద్యోగులు
- ఓపెన్ స్కూల్ అర్హతలకే పీఠం..
- నిజాయితీ గల ఉద్యోగులకు మానసిక నరకం
- సాగునీటి శాఖలోని కీలకమైన ఓ ఆఫీస్ లో సాగుతున్న దందా ఇది

నీటి పారుదల శాఖలోని కీలకమైన ఓ ఆఫీస్ కరప్షన్ కు కేరాఫ్ గా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హనుమకొండ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కార్యాలయంలో ప్రధానంగా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం కలెక్షన్ సెంటర్ అయిందనే ఫిర్యాదులు ప్రభుత్వ నిఘా వర్గాలకు అందుతున్నాయి. బదిలీలు, డిప్యుటేషన్లు, ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు.. ఇలా ఏ పని కావాలన్నా ఇక్కడ బేరం కుదుర్చుకుని డబ్బు సమర్పించుకోవాల్సిందేనన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో చక్రం తిప్పుతున్న ఇద్దరు మహిళా ఉద్యోగుల హవా నడుస్తోందని, వీరి తీరుతో నిజాయితీ గల ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిసింది. అయితే సంబంధిత ఉన్నతాధికారుల అనుమతితోనే ఈ వసూళ్ల వ్యవహారాన్ని సదరు ఉద్యోగులు దర్జాగా సాగిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.

-— అక్షరదర్బార్, హనుమకొండ

## భారీ వర్షంతో ఓసిపిల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

- సింగరేణి అధికార వర్గాలు
- రెండు గనుల్లోకి చేరిన 8 కోట్ల గ్యాలన్ల వర్షపు నీరు
- 9,999 టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని రెండు ఓపెన్ కాస్ట్ గనుల్లో మంగళవారం రాత్రి నైట్ షిఫ్ట్ నుండి బొగ్గు ఉత్పత్తి, మట్టి తవ్వకాలు నిలిచిపోయాయి. కేటీకే ఓసిపి 2, కేటీకే ఓసిపి 3 గనుల్లోకి సుమారు 8 కోట్ల గ్యాలన్ల వర్షపు నీరు చేరడంతో నాలుగు షిఫ్టుల్లో కలిపి మొత్తం 9,999 టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. క్వారీల్లో నిలిచిన నీటిని బయటకు తోడేందుకు కేటీకే ఓసిపి 2లో 300 హెచ్‌పి సామర్థ్యం గల 8 విద్యుత్ మోటార్లను, ఓసిపి 3లో హెవీ కెపాసిటీ మోటార్లను అమర్చి పంపింగ్ చర్యలు వేగవంతం చేసినట్లు అధికారులు వివరించారు.



# దామిని 'దగా'

**మొలకెత్తని విత్తనాలు 'కే 14-4' బ్యాచ్ వి - పరకాలలో ఆర్కే సీడ్స్ ఎదుట రైతు ఆగ్రహజ్వాలల.. ధర్నా**

- స్పందించని షాపు యజమాని
- నివేదిక రాగానే చర్యలు.. ఏవో శ్రీనివాస్

**అక్షరదర్బార్, పరకాల**




గతేడాది మిర్చి పంటకు మంచి దిగుబడితో పాటు గిట్టుబాటు ధర రావడంతో ఈసారి కూడా అదే ఆశతో సాగుకు సిద్ధమైన పరకాల, నడికూడ మండలాల రైతులకు విత్తన వ్యాపారి గొలుసు దెబ్బతీశారు. రూ.వందలు వెచ్చించి కొనుగోలు చేసిన మిర్చి విత్తనాలు అసలు మొలకెత్తకపోవడంతో రైతన్నలు ఆందోళన బాట పట్టారు. 'దామిని 541' (కే 144 బ్యాచ్) విత్తనాలు నకిలీవని తెలడంతో ఆగ్రహించిన రైతులు పరకాల పట్టణంలోని ఆర్కే సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం ఎదుట ధర్నాకు దిగారు.

**ప్యాకెట్ రూ.600.. వేలల్లో నష్టం**

నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన రైతులు ఒక్కొక్కరు 20 నుండి 30 ప్యాకెట్ల చొప్పున 'దామిని 541' విత్తనాలు కొనుగోలు చేశారు. ఒక్కో ప్యాకెట్‌కు రూ.600 చొప్పున వేలాది రూపాయలు వెచ్చించారు. గతేడాది గ్రామానికి చెందిన ఓ రైతు ఫీల్డ్ వర్క్ ఆధారంగా ఈసారి కూడా మంచి దిగుబడి వస్తుందనే నమ్మకంతో పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. అయితే, విత్తనాలు నాటి రోజులు గడుస్తున్నా మొలకలు రాకపోవడంతో తమ శ్రమ, పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యజమాని 'ఎస్కేప్'..దొంగసమాధానాలు విత్తనాలు మొలకెత్తకపోవడంతో బాధితులు షాపు యజమానిని ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. నేరుగా షాపు వద్దకు వెళ్లగా గుమస్తాలు రకరకాల కబుర్లు చెప్పడం మొదలుపెట్టారు. యజమాని తిరుపతికి వెళ్లారని ఒకసారి, అరుణాచలం, గుజరాత్ వెళ్లారని మరొకసారి దాటవేత ధోరణి ప్రదర్శించడంతో సహనం కోల్పోయిన రైతులు షాపు ముందే బైఠాయించి ఆందోళనకు దిగారు.

**రీ-ప్లేస్ చేసినా తీరని భయం**

రైతుల నిరసనతో దిగివచ్చిన షాపు యాజమాన్యం 'కే 144' బ్యాచ్‌కి బదులుగా వేరే బ్యాచ్ విత్తనాలను రైతులకు పంపిణీ చేసింది. అయితే, ఇప్పుడు ఇచ్చిన విత్తనాలు అయినా మొలకెత్తుతాయో లేదోనన్న అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఇవి కూడా మొలకెత్తకపోతే పంట కాలం వృథా అవ్వడమే కాకుండా తీరని నష్టం జరుగుతుందని, షాపు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించి పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

**చర్యలు తప్పవు.. ఏవో శ్రీనివాస్**

బాధిత రైతుల ఫిర్యాదుతో స్పందించిన వ్యవసాయ అధికారి (ఏవో) శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సమగ్ర విచారణ నిమిత్తం సంబంధిత మిర్చి విత్తనాల నమూనాలను (శాంపిల్స్) హైదరాబాద్‌లోని విత్తన పరీక్షా కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. ల్యాబ్ నివేదిక వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం సీడ్స్ షాపు యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.




## నిరుద్యోగులకు బిగ్ అలర్ట్

- 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల
- వివిధ శాఖల్లో ఖాళీల భర్తీకి టీఎస్ఎల్పీఆర్బీ నాలుగు నోటిఫికేషన్లు జారీ
- పోలీస్, ఎస్పీఎఫ్, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా పోస్టులు
- త్వరలోనే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం

**అక్షరదర్బార్, హైదరాబాద్**

పోలీస్ ఉద్యోగం మీ లక్ష్యమా? ఖాకీ డ్రెస్ వేసుకోవాలని కలలు కంటున్న నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చే తీపి కబురు అందించింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్ పీఆర్ బీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ల ద్వారా పోలీస్ శాఖ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్), ఫైర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, జైళ్ల శాఖల్లో ఖాళీలను నేరుగా భర్తీ చేయనున్నారు.

**శాఖల వారీగా పోస్టుల వివరాలు**

తెలంగాణ పోలీస్ శాఖలో పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) 3,697, (ఏఆర్) 1,052, సబ్ ఇన్స్‌పెక్టర్ (సివిల్) 148, అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ (ఎఫ్ పీబీ) 23, రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్ (ఏఆర్) 14, రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్ (టీజీఎస్పీ) 12, పోలీస్ కానిస్టేబుల్ 24, రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్ 3, పోలీస్ కానిస్టేబుల్ (డ్రైవర్ పీటీఓ) 20, పోలీస్ కానిస్టేబుల్ (మెకానిక్ పీటీఓ) 7, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్)లో కానిస్టేబుల్ 1,380, సబ్ ఇన్స్‌పెక్టర్ 44, ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, సివిల్ డిఫెన్స్ లో ఫైర్ ఫైటర్ 751, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, జైళ్లు, దిద్దుబాటు సేవల శాఖలో వార్డర్ (పురుషులు) 196, వార్డర్ (మహిళలు) 12, డిప్యూటీ జైలర్ (పురుషులు) 14, డిప్యూటీ జైలర్ (మహిళలు) 1

**అభ్యర్థులకు సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే తేదీలతో పాటు సమగ్ర షెడ్యూల్‌ను టీఎస్ఎల్ఆర్బీ త్వరలోనే విడుదల చేయనుంది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు కేవలం బోర్డు అధికారిక వెబ్‌సైట్ www.tgplrb.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియకు ముందే అభ్యర్థులు తమ శారీరక ఎత్తు, కొలతలు, వైద్య ప్రమాణాలను సివిల్ సర్జన్ ద్వారా సరి చూసుకోవాలని నియామక మండలి సూచించింది.

# కక్ష సాధింపు రాజకీయాలు

- మాజీ ఎమ్మెల్యే పెద్దిపై సీఎంవో కుట్రలు
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తీవ్ర క్రూరంగా మారుతోందని, రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే ధ్యేయంగా పాలన సాగుతోందని బీఆర్ఎస్ (బీఆర్ఎస్) ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి నిలువెత్తు నిదర్శనమని ఆయన ఆరోపించారు.

**ఆస్తిపై సీఎం సన్నిహితుడి కన్ను**



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం హైదరాబాద్ లో మాట్లాడుతూ... "నర్సంపేటకు చెందిన కొందరు వ్యాపారులు వాసవి బిల్డర్స్‌కు తమ భూమిని విక్రయించారు. అయితే ఆ వివాదాస్పద ఆస్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఫహీం ఖురేషీ కన్నుపడింది. ఈ క్రమంలో వాసవి బిల్డర్స్ విజయ్ కుమార్‌తో కలిసి ఫహీం ఖురేషీ కుట్రకు తెరలేపారు" అని పేర్కొన్నారు. సైబరాబాద్‌లోని ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈవోడబ్ల్యూ)లో కేసు నమోదు చేయించి, నర్సంపేటకు చెందిన వ్యాపారులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తీవ్రంగా టార్చర్ చేశారని ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. "ఏదో రకంగా పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు చెప్పాలని పోలీసులు వారిపై ఒత్తిడి తెచ్చారు. ఈ కేసులో ఆయనను కూడా ముద్దాయి (అక్యూజ్డ్)గా చేర్చేందుకు పక్కా ప్రణాళిక రచించారు" అని ఆరోపించారు.

**పోలీస్ ఉన్నతాధికారులూ నిస్సహాయులేనా?**

ఈ వేధింపుల విషయమై పెద్ది సుదర్శన్ రెడ్డి డీజీపీ సీవీ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన కూడా తన నిస్సహాయతను వ్యక్తం చేశారని తెలిపారు. "నా చేతిలో ఏమీ లేదు.. అంతా సీఎం ఆఫీస్, ఫహీం ఖురేషీలే చూసుకుంటున్నారు" అని డీజీపీ చేతులెత్తేయడం రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శించారు.

**అక్రమాలను ప్రశ్నించినందుకేనా ఈ వేధింపులు?**

ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో జరిగిన 'బంకర్ బెడ్ల కుంభకోణాన్ని' బయటపెట్టి ప్రశ్నించినందుకే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఈ స్థాయిలో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అధికారులను, వ్యవస్థలను వాడుకుంటూ బీఆర్ఎస్ నాయకులను అణచివేయాలని చూస్తున్నారని, ఈ అరాచక పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

# పాత కక్షలతోనే గొంతు కోసి హత్య

- 72 గంటల్లోనే ముఠా గుట్టురట్టు
- బీఆర్ నగర్ యువకుడి హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్
- వేటకత్తి, 2 బైక్‌లు, 4 మొబైల్స్ స్వాధీనం

**అక్షరదర్బార్, వరంగల్**

పాత కక్షలను మనసులో పెట్టుకుని ఒక యువకుడిని దారుణంగా గొంతు కోసి హత్య చేసిన సంఘటనలో వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు సంచలన విజయం సాధించారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘోర హత్య కేసును కేవలం 72 గంటల వ్యవధిలోనే ఛేదించి, ప్రమేయం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ కరెస్వామి వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం సుమారు 5.12 గంటల ప్రాంతంలో ఖిలా వరంగల్‌లోని బీఆర్ నగర్‌కు చెందిన మాధ అనిల్ (23) ఉర్సుగుట్టలోని అకుతోట ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న సీపీఎం కార్యాలయం సమీపంలో ఉండగా.. ప్రధాన నిందితుడు గిరబోయిన మహేందర్ తన సహచరులతో కలిసి దాడి చేశాడు. పదునైన ఫోల్డింగ్ కత్తితో గొంతు కోసి, ఛాతిపై తీవ్రంగా పొడవడంతో అనిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి సోదరుడు మాధ సాంబరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**పాత కక్షలే కారణం**

2023 వినాయక చవితి ఉత్సవాల్లో డీజే ఏర్పాటు విషయమై మృతుడు అనిల్‌కు, ప్రధాన నిందితుడు మహేందర్‌కు మధ్య వివాదం మొదలైంది. ఆ తర్వాత డిసెంబర్ 31న జరిగిన ఘర్షణలో అనిల్ వర్గం మహేందర్‌పై దాడి చేయగా, అప్పట్లో కేసు నమోదు అయింది. ఆ కక్షను మనసులో ఉంచుకున్న మహేందర్, బీరన్న బోనాల పండగ కోసం అనిల్ ఊరికి వచ్చాడని తెలుసుకొని పక్కా పథకం ప్రకారం తన అనుచరులతో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టాడు.

**చెక్ పోస్ట్ వద్ద దొరికిపోయిన నిందితులు**

మంగళవారం ఆర్టీఏ జంక్షన్ వద్ద సాధారణ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా పారిపోతున్న నలుగురిని పోలీసులు చాకచక్యంగా వెంబడించి పట్టుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో వారిని అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితుల్లో గిరబోయిన మహేందర్ అలియాస్ మహి (టిప్పర్ డ్రైవర్, బి.ఆర్. నగర్, రౌడీ/సస్పెక్ట్ షీటర్), కంప రాజేష్ (స్క్రాప్ వ్యాపారి, ఎస్ఆర్ఆర్. తోట), భూక్యపూర్ణచందర్ అలియాస్ పున్ను (డెకరేషన్ వర్కర్, బీఆర్ నగర్), కొండపాక కమలేష్ (విద్యార్థి, రాజీవ్ కాలనీ, కరీమాబాద్) ఉన్నారు. నేరానికి ఉపయోగించిన ఫోల్డింగ్ కత్తి, 2 ద్విచక్ర వాహనాలు, రక్తపు మరకలు ఉన్న దుస్తులు, 4 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



# సినారె జయంతి వేడుకలు

**అక్షరదర్బార్, హనుమకొండ**

ప్రముఖ కవి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణరెడ్డి జయంతిని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ రాంనగర్ లోని జిల్లా సంఘ భవనంలో క్లాస్మేట్ క్లబ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రిటైర్డ్ ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో నలుగురు కవులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కుందూరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కరీంనగర్ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో జన్మించి ప్రపంచ విఖ్యాత కవిగా జ్ఞానపీఠ పురస్కారం పొందడం తెలంగాణ ప్రాంత ప్రజలకు గర్వకారణమని అన్నారు. క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధి రిటైర్డ్ ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రముఖులను గుర్తించి స్మరించాలని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ప్రముఖ కవులు శనిగరం రాజమోహన్, రామబ్రహ్మాచారి, కుందూరు గోపాల్ రెడ్డి, ఎండీ నయీముద్దీన్ లను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ నయీముద్దీన్, ఉపాధ్యక్షుడు నారాయణరావు, కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, సమ్మయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు



# పారదర్శకంగా భూముల రీసర్వే

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి
- ముప్పారం, షోడషపల్లిలో భూముల రీసర్వేపై గ్రామసభలు

**అక్షరదర్బార్, ధర్మసాగర్**

జిల్లాలోని 70 గ్రామాల్లో చేపట్టిన భూముల రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి చెప్పారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ముప్పారం, వేలేరు మండలం షోడశపల్లిలో భూముల రీసర్వేపై భూములు, కొలతల శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కొలతల శాఖ అధికారులు, సర్వేయర్లు భూముల రీసర్వేకి సంబంధించిన అంశాలపై గ్రామసభలో రైతులు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సభల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి మాట్లాడుతూ భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూముల రీ సర్వే జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూముల రీసర్వే చేపడుతుండగా సంబంధిత రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేయర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక, ధర్మసాగర్ తహసిల్దార్ భావ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ఆకారపు సురేష్, షోడషపల్లి గ్రామ సర్పంచ్ రమాదేవి, వేలేరు తహసిల్దార్ కోమి, సర్వేయర్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ కుటుంబానికి చెక్కు అందజేత

అక్షరదర్బార్, హనుమకొండ: ఆకస్మికంగా మరణించిన హోంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం చెక్కును బుధవారం సీపీ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయ సహకారాలను అందిస్తున్న హోంగార్డ్స్ ఆకస్మికంగా గాని లేదా ప్రమాదాల్లో మరణిస్తే సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, మరణించిన హోంగార్డ్స్ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించాలని రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మికంగా మరణించిన పి శ్రీనివాస్ రెడ్డి భార్యకు పోలీస్ కమిషనర్ ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.





# రైతులకు భూ సమస్యలు లేకుండా సర్వే

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- అప్పయ్యపల్లిలో భూ సర్వేపై గ్రామసభ నిర్వహణ
- 450 ఎకరాల్లో శాస్త్రీయంగా హద్దుల నిర్ధారణ

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : రైతులకు భూ సమస్యలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగానే గ్రామాలోనే భూ సర్వే నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం గణపురం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అప్పయ్యపల్లిలోని 99 సర్వే నంబర్లలోని 450 ఎకరాల్లో భూ సర్వే నిర్వహించి హద్దులను శాస్త్రీయంగా నిర్ధారిస్తామన్నారు. పొరపాట్లను సరిదిద్ది నిజమైన యజమానుల పేరిట రికార్డులు మారుస్తామన్నారు. పట్టాలు సక్రమంగా ఉంటే రైతుబంధు, రైతుభరోసా, యూరియా పంపిణీ సులభమవుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, తహసీల్దార్, ఎంపీడీవో, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే), అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కలెక్షన్ సెంటర్!

## బదిలీలు, డిప్యుటేషన్లు, ప్రమోషన్లు, సెక్షన్లకు డబ్బు డిమాండ్

- **బేరం కుదిరి ముడుపులు అందాకే ఉత్తర్వులు**
- **బదిలీలకు రూ.30 వేల నుంచి రూ.40 వేలు, డిప్యుటేషన్ కు కనీసం రూ.20 వేలు**
- **లాభదాయకమైన సెక్షన్ల కేటాయింపునకు రూ.లక్ష**
- **కారుణ్యానికీ కక్కుర్తే.. చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల వద్ద రూ.3 లక్షల బేరాలు**
- **లీడర్ల లెటర్లకూ కేర్ లేదు.. మాకు అందాల్సింది అందితేనే ఆర్డర్లని స్పష్టం**
- **ఉన్నతస్థాయి ఆశీస్సులతో అన్నీ తామై వ్యవహరిస్తున్న ఇద్దరు ఉద్యోగులు**
- **ఓపెన్ స్కూల్ అర్హతలకే పీఠం.. నిజాయితీ గల ఉద్యోగులకు మానసిక నరకం**
- **సాగునీటి శాఖలోని కీలకమైన ఓ ఆఫీస్ లో సాగుతున్న దందా ఇది**

**అక్షరదర్బార్, హనుమకొండ**




నీటి పారుదల శాఖలోని కీలకమైన ఓ ఆఫీస్ కరప్షన్ కు కేరాఫ్ గా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హనుమకొండకేంద్రంగాపనిచేస్తున్న ఈకార్యాలయంలో ప్రధానంగా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం కలెక్షన్ సెంటర్ అయిందనే ఫిర్యాదులు ప్రభుత్వ నిఘా వర్గాలకు అందుతున్నాయి. బదిలీలు, డిప్యుటేషన్లు, ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు.. ఇలా ఏ పని కావాలన్నా ఇక్కడ బేరం కుదుర్చుకుని డబ్బు సమర్పించుకోవాల్సిందేనన్న ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగాఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో చక్రం తిప్పుతున్న ఇద్దరు మహిళా ఉద్యోగుల హవా నడుస్తోందని,వీరి తీరుతో నిజాయితీ గల ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిసింది. అయితే సంబంధిత ఉన్నతాధికారుల అనుమతితోనే ఈ వసూళ్ల వ్యవహారాన్ని సదరు ఉద్యోగులు దర్జాగా సాగిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.

### రేటు ఫిక్స్ అయితేనే ఆర్డర్లు

ఈ కార్యాలయంలోని ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం నుంచి బదిలీలు,డిప్యుటేషన్లు,ప్రమోషన్లులేదాకారుణ్యనియామకాల ఆర్డర్లు రావాలంటే ముందుగా రేటు ఫిక్స్ కావాల్సిందేనని ఆరోపణలు ఉన్నాయి. బదిలీ అవకాశం ఉన్న, డిప్యూటేషన్ కావాలనుకున్న, ప్రమోషన్ పొందే ఉద్యోగులు, ఇంజనీర్లు ఎస్టాబ్లిష్మెంట్ విభాగంలో అన్ని తామై వ్యవహరిస్తున్న ఇద్దరు ఉద్యోగులను సంప్రదించాకే ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతున్నట్లు వినికిడి. సెక్షన్ల కేటాయింపు కూడా ఇక్కడ బాగానే రేటు పలుకుతున్నట్లు సమాచారం. సాధారణ బదిలీల కోసం రూ.30,000 నుండి రూ.40,000 వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్ల నుండి సూపరింటెండెంట్ స్థాయి వరకు డిప్యుటేషన్ కావాలంటే కనీసం రూ.20,000 సమర్పించుకోవాల్సిందేనని తెలుస్తోంది. ఉద్యోగంలో ఉండగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు దక్కాల్సిన కారుణ్య నియామకాలకూ వదలకుండా రూ.3 లక్షల వరకు బేరం పెడుతున్నట్లు సమాచారం. ఇక లాభదాయకమైన ప్రాధాన్య సెక్షన్ల కేటాయింపు కోసం ఏకంగా రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వసూళ్ల దందా ఓపెన్ గా జరుగుతున్నట్లు టాక్.

### ఆమోదం రాకముందే బెదిరింపుల

ఉద్యోగులు ఏ పని కోసం వెళ్లినా మొదట "కాదు..కుదరదు" అని తిరస్కరించడం, ఆతర్వాత డబ్బు కోసం బేరసారాలు ఆడటం ఇక్కడ ఉన్నతస్థాయి ఆశీస్సులు కలిగిన ఉద్యోగులకు పరిపాటిగా మారింది. ప్రజాప్రతినిధులు లేదా పొలిటికల్ లీడర్ల రికమండేషన్ లెటర్లు తెచ్చినా సరే, "వారు కేవలం రికమండ్ చేశారు అంతే.. మాకు అందాల్సింది అందితేనే ఫైల్ ముందుకు కదులుతుంది" అని నిర్మొహమాటంగా చెబుతున్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు.

### నిబంధనలు గాలికి.

గత ఐదేళ్లుగా ప్రమోషన్ల కేటాయింపులో దామాషా నిష్పత్తిని అస్సలు పాటించలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రిటైర్‌మెంట్ ద్వారా ఖాళీ అయిన పోస్టులను అర్హులైన వారికి ఇవ్వకుండా, బేరాలు కుదుర్చుకుని అర్హత లేని వారికి కట్టబెడుతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. డిపార్ట్‌మెంటల్ టెస్టులు పాస్ అయి, తగిన పరిజ్ఞానం ఉన్నవారిని ఇక్కడ తమ ప్రయోజనాల కోసం పక్కన పెడుతున్నారని, ఓపెన్ స్కూల్ ద్వారా విద్యార్హతలు సాధించి, డిపార్ట్‌మెంట్ టెస్టులు కూడా పాస్ కాని అవగాహన లేని వ్యక్తులను కీలకమైన పోస్టుల్లో కూర్చోబెడుతున్నారనేది ప్రచారంలో ఉంది. నిబంధనలకు విరుద్ధంగా అటెండర్ల స్థాయి నుంచి జూనియర్ అసిస్టెంట్లుగా ఇచ్చిన ప్రమోషన్లపై ప్రస్తుతం ఉన్నత స్థాయిలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ దందాపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు దృష్టిసారించినట్లు సమాచారం. ఉత్తర్వులను అమ్ముకుంటూ అక్రమార్జనకు అలవాటు పడిన ఉద్యోగుల తీరుపై విచారణ జరిపి, గత ఐదేళ్ల ప్రమోషన్ల రికార్డులను పునః సమీక్షించాలనే డిమాండ్ బాధితుల నుంచి వినవస్తోంది.

## పెద్ద పులుల సంరక్షణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం

- **డీఎఫ్ఓ జి. కిష్టాగౌడ్**
- **పాండవుల గుట్ట వద్ద అంతర్జాతీయ పెద్ద పులుల దినోత్సవం**
- **ట్రెక్ వాక్, టైగర్ టాక్ అవగాహన కార్యక్రమం నిర్వహణ**



అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి : ఒకప్పుడు పెద్ద పులులకు నిలయమైన భూపాలపల్లి అడవుల్లో శాఖాహార జంతువుల వేట వల్ల అవి కనుమరుగయ్యాయని, పులుల సంరక్షణ ప్రజల భాగస్వామ్యం, అవగాహనతోనే సాధ్యమని జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) జి. కిష్టాగౌడ్ అన్నారు. అంతర్జాతీయ పెద్ద పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అటవీ శాఖ, యుఎఫ్ఈపి, జన విజ్ఞాన వేదిక, ఎకో క్లబ్, హరిత స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పాండవుల గుట్ట వద్ద ట్రెక్ వాక్, టైగర్ టాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ భూపాలపల్లి అడవులను టైగర్ కారిడార్‌గా తీర్చిదిద్దే ప్రతిపాదనలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధికారులు కాజీపేట పురుషోత్తం, జి. సారయ్య, యుఎఫ్ఈపి ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి రాజు, సాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు. రహీం పాముల ప్రదర్శన చేయగా, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.



## డీలర్ తండ్రిని పరామర్శించిన నాగుర్ల

**అక్షరదర్బార్,హనుమకొండ:**

ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకుడు అమ్మ జగన్ తండ్రి అనారోగ్యంతో రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పిన ఆయన, వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పున్నమి రాజేందర్ రెడ్డి, భారత్ సీడ్ రాజు, గోమాత సంపత్ రెడ్డి తదితర ఫర్టిలైజర్, సీడ్ డీలర్లు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందాలి

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**
- **కాంగ్రెస్ పార్టీలో చేరిన గట్లకానిపర్తి బీఆర్ఎస్ నాయకులు**
- **ఎమ్మెల్యే సమక్షంలో కండువా కప్పుకున్న నేతలు**

అక్షరదర్బార్, శాయంపేట : భూపాలపల్లి నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తక్షణమే అందేలా నాయకులు, అధికారులు చూడాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామ సర్పంచ్ వైనాల విజయ కుమారస్వామి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉపసర్పంచ్ ఒంటెల లావణ్య కరుణాకర్, సీనియర్ నాయకులు సుమారు 20 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు సంతోష్, రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకండి చంద్రమౌళి, వార్డు సభ్యులు సమ్మయ్య, సవిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

